లక్నాపూర్ ప్రాజెక్టులో చేప పిల్లలు విడుదల

చేప పిల్లలు వదులుతున్న మత్స్యశాఖ ఏడీ వెంకయ్య, మత్స్యకారులు

పరిగి, నవంబర్ 15 : పరిగి మండలంలోని లక్నాపూర్ ప్రాజెక్టులో శుక్రవారం ప్రభుత్వం తరపున ఉచితంగా 1,33,500 చేప పిల్లలు వదిలారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను అందించడం జరుగుతుందని మత్స్య శాఖ ఏడీ వెంకయ్య తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఆనెం నర్సింహులు, మత్స్య సహకార సంఘం కార్యదర్శి దుర్గాప్రసాద్, సంఘం నాయకులు ఆంజనేయులు, గోపాల్, శంకర్, పవన్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదాం

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, నవంబర్ 15: పరిగిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8, 15వ వార్డుల్లో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విడుతల వారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, నాయకులు మల్లేష్‌యాదవ్, నరేశ్ యాదవ్, రాంరెడ్డి, కావలి యాదయ్య, ధన్నారం రాజు, చింటూ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, నవంబర్ 15 : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, మరికల్, కన్మన్‌కల్వ, కొత్తపల్లి, గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సలీమ్, రాజేందర్‌రెడ్డి, శేఖర్, నీల్యానాయక్, రమేశ్, రాములు, ఖాదర్, శ్రీకాంత్, నరేందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు సర్కార్ అండ..

చెరువులో చేప పిల్లలు వదులుతున్న నాయకులు

కులకచర్ల, నవంబర్ 15 : ప్రభుత్వం మత్స్యసహకార సంఘాలకు అండగా ఉంటుందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామంలో 14,500 చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, రాంచంద్రయ్య, డైరెక్టర్లు బసయ్య, అనంతయ్య, నాయకులు జలీల్, శ్రీనివాస్, సంఘం అధ్యక్షుడు మొగులయ్య, కృష్ణయ్య, నర్సింహారెడ్డి, మత్స్యసహకార సంఘం అధికారులు మునీందర్, ఏడీ వెంకన్న, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

వెంకన్నస్వామి (ఫైల్)

దేవ్‌కుమార్ (ఫైల్)

శేరిలింగంపల్లి, నవంబర్ 15: ప్రమాదవశాత్తు ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబ్‌ఉల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం... కాకినాడ ప్రాంతానికి చెందిన కేసాని వెంకన్నస్వామి(30) ఐటీ కారిడార్‌లోని అమెజాన్ కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా, విశాఖపట్నం హరిజన బస్తీకి చెందిన పిల్లి దేవ్‌కుమార్(25) మైక్రో సాఫ్ట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే నానక్‌రాంగూడలోని పీజీ హాస్టల్‌లో నివాసం ఉంటున్న వీరిద్దరూ గురువారం రాత్రి సెకండ్‌షో సినిమాకు వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గచ్చిబౌలి వైపు నుంచి నానక్‌రాంగూడ విప్రో సర్కిల్ వైపు నుంచి ద్విచక్రవాహనంపై తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్‌లో మలుపుతిరిగి డివైడర్‌కు ఢీకొన్నారు.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకన్నస్వామి, దేవ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని కొండాపూర్ జిల్లా దవాఖానకు తరలించగా.. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బైక్ నడిపిన వెంకన్నస్వామి హెల్మెట్ పెట్టుకున్నా బెల్టు పెట్టుకోకపోవడం, వెనుక కూర్చున్న దేవ్‌కుమార్‌కు హెల్మెట్ లేకపోవడంతో తలకు తీవ్రగాయాలై మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా దవాఖానకు తరలించి గచ్చిబౌలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని

యాలాల, నవంబర్15: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి తగిన మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని దేవనూర్, పెర్కంపల్లిలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అధికా రులు, రైస్ మిల్లర్లు జాప్యం జరగకుండా త్వరితగతిన వడ్ల కొనుగోలు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నరకం వరికి రూ.500ల బోగస్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

తాండూరు, నవంబర్15: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం గౌతమ్ మాడల్ స్కూల్లో అండర్ 17 ఖోఖో స్టేట్ మీట్ టోర్నమెంట్ పోటీలను మున్సిపల్ వైస్ పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే బాధ్యత పీఈటీలు తీసుకోవాలన్నారు. టోర్నమెట్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థి సత్తా చాటాలన్నారు. తాండూరులో క్రీడా టోర్నమెంట్ నిర్వహించడానికి పీఈటీలు ముందుకు వస్తే తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

వైభవంగా రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

విగ్రహ ప్రతిష్ఠాపనా కార్యక్రమంలో పాల్గొన్న మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

యాలాల, నవంబర్15: రక్త మైసమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రజలందరి మీద ఉండాలని శాసన మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామం లో రక్త మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. అంతకు ముందు శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వడ్డె రాము లు ఆధ్వర్యంలో జరిగిన భోనాల కార్యక్రమం కనుల పండువగా జరిగింది.

కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్, నవంబర్ 15 : కార్తిక మాసం అనంతగిరి పెద్ద జాతర సందర్భంగా శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దంపతులు వికారాబాద్ అనంతపద్మనాభస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతపద్మనాభ స్వామివారి కల్యాణం, రథోత్సవం వంటి కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు.

కొనసాగుతున్న మెథడిస్ట్ జాతర...

కానుకలు సమర్పించుకుంటున్న భక్తులు

ధారూరు, నవంబర్ 15: ధారూరు మెథడిస్టు జాతరకు నాలుగో రోజు భక్తుల సంఖ్య పెరిగింది. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారు. జాతర ప్రాంగణానికి భారీ వాహనాలను నిషేధించారు. యాత్రికులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. యాత్రికుల సౌకర్యార్థం ఆటోలను ఉచితంగా జాతర ప్రాంగణం వరకు తీసుకెళ్లడానికి జాతర కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధారూరుస్టేషన్‌లో నిలుపుతు న్నారు. ఏసుక్రీస్తు పాట పాటలతో జాతర ప్రాంగణం హోరెత్తుతున్నది. భక్తులకు బైబిల్‌లను ఉచితంగా దాతలు అందజేస్తున్నారు. కాగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి శుక్రవారం జాతరను సందర్శించారు.

రైతులపై నిర్బంధం తగదు

బాధిత రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు

కొడంగల్, నవంబర్ 15 : భూసేకరణ పేరుతో రైతులపై నిర్బంధం తగదని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం దుద్యాల మండలంలోని లగచర్ల, రోటిబండ తండా, పులిచెర్ల కుంటతండా, పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లోని ఫార్మా భూ బాధిత రైతులను వారు పరామర్శించి.. మాట్లాడారు. అభివృద్ధి పేరుతో దుద్యాల మండ లంలోని ఐదు గ్రామాల్లో పచ్చని పంట పొలాలను ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం లాక్కోవాలని చూడడంపై మండిపడ్డారు. పోలీసులు రైతులను అక్రమంగా అరెస్టు చేస్తుండడంతో యువకులు, రైతులు గ్రామాలను వదిలి ఎక్కడో తలదా చుకొంటున్నారని, ఇండ్ల వద్ద చిన్న పిల్లలతో మహిళలు బిక్కుబిక్కు జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఫార్మావద్దు.. మా భూములు మాకే కావాలని వేడుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజల అభిష్టాన్ని గుర్తించి ఫార్మా విలేజ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

పరిగి, నవంబర్ 15: గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈనెల 17, 18వ తేదీల్లో గ్రూప్-3 పరీక్షల కేంద్రాలను పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, పల్లవి డిగ్రీ కళాశాల, న్యూ బ్రిలియంట్ హై స్కూల్, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, విద్యారణ్యపురిలోని ఓగా బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు , 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎస్ఐ సూచించారు.

ఆలయాలకు కార్తిక శోభ..

నవాబుపేట, నవంబర్15: కార్తిక పౌర్ణమిని పురష్కరించుకుని మండల పరిధిలోని యెల్ల కొండ పార్వతీ పరమేశ్వర ఆలయంలో భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు.

పట్టపగలే ఐటీ కారిడార్‌లో..

కత్తితో బెదిరించి దారిదోపిడీ

- 10 రోజుల కిందట గచ్చిబౌలి స్టేడియం వద్ద ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు

శేరిలింగంపల్లి, నవంబర్ 15: కత్తితో బెదిరించి ఓ ప్రేమజంట వద్ద దారిదోపిడీకి పాల్పడిన ఇద్దరిలో ఓ వ్యక్తిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేయగా.. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. గచ్చిబౌలి స్టేడియం సమీపంలో ఈ దోపిడీకి పాల్పడిన స్కూటీపై వచ్చిన సదరు వ్యక్తులు బీదర్ వరకు పలుచోట్ల ఈ తరహాలో కత్తి చూపించి పలువురి వద్ద సెల్‌ఫోన్లు, ఆభరణాల చోరీలకు పాల్పడినట్లు మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ వెల్లడించారు. శుక్రవారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. పహాడీ షరీఫ్ షాహిన్‌నగర్‌కు చెందిన సయ్యద్ జుబైర్ అలీ అలియాస్ ముజ్జు(20) స్కూటీపై మరో వ్యక్తితో వచ్చి ఈనెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో గచ్చిబౌలి స్టేడియం సమీపంలో టీసీఎస్ నుంచి లింగంపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సెనగల ప్రశాంత్, జాహ్నవీలను ఆపి కత్తితో బెదిరించి రెండు సెల్‌ఫోన్లతోపాటు వెండి చెవిరింగులు, బ్రాస్‌లెట్ మొత్తం రూ.50వేలు విలువజేసే వస్తువులు లాక్కొని పరారయ్యారు. అదేరోజు రాత్రి వరకు గచ్చిబౌలి నుంచి బీదర్ వరకు దాదాపు 10 ప్రాంతాల్లో పలువురిని బెదిరించి దోపిడీలకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గచ్చిబౌలి పోలీసులు శుక్రవారం మసీదుబండాలో వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వ్యవహరించిన నిందితుడు జుబైర్ అలీని అదుపులోకి తీసుకొని విచారించగా.. అసలు విషయం అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి స్కూటీ, రెండు సెల్‌ఫోన్లు, రూ.25వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బీదర్ వరకు పలు ప్రాంతాల్లో ఈ తరహా దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో తెలిందని, ఎక్కడెక్కడ సంఘటనలు జరిగాయో, కేసులు నమోదయ్యాయో పరిశీలించాల్సి ఉందని ఏసీపీ శ్రీకాంత్ తెలిపారు. నిందితుడు జుబైర్‌పై ఇప్పటికే అబిడ్స్, అత్తాపూర్, కాచిగూడ, అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పాత కేసులు ఉన్నాయని, పీడీ యాక్టు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబ్‌ఉల్లాఖాన్, డీఐ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్

దారి దోపిడీ.. నలుగురు అరెస్టు

బంగారు గొలుసు, సెల్‌ఫోన్లు స్వాధీనం

దారిదోపిడీ చేసిన నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ వెంకటేశ్వర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 15: సులభంగా డబ్బులు సంపాదించాలని, నిర్మాణుష్య ప్రదేశాలను ఎంచుకుని దారి దోపిడీకి పాల్పడిన నలుగురుని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో దారి దోపిడీకి పాల్పడిన నిందితుల వివరాలను కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ వెంటకటేశ్వర్‌రావు వెల్లడించారు. యాదాద్రి జిల్లా వలిగొండకు చెందిన బీర్బల్‌సింగ్ బీబాసు(25) నగరంలోని గండిమైసమ్మ ప్రాంతంలో నివసిస్తూ వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన బాగేందర్‌సింగ్/బబ్లూసింగ్ (29) వెల్డర్‌గా, కాజీపేటకు చెందిన రవిసింగ్ బౌరి/బబ్లూ సింగ్(20) వెల్డర్‌గా, దండు నగేశ్(20) డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ.. గండిమైసమ్మలో నివాసం ఉంటున్నారు. వారంతా కలిసి ఓ ముఠాగా ఏర్పడి.. కేపీహెచ్‌బీ కాలనీ 4, 5వ ఫేజ్‌ల సమీపంలో నిర్మాణుష్య ప్రదేశంలో దారిదోపిడీకి పాల్పడ్డారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు అంకమరావు, వెంకటసురేశ్‌లను వేర్వేరు చోట్ల అడ్డగించి.. కత్తితో బెదిరించి.. బంగారు గొలుసు, రెండు సెల్‌ఫోన్‌లను దోచుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. ఒక్క రోజులోనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారివద్ద దొంగిలించిన 1.5 తులాల బంగారు గొలుసు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా పనిచేసిన సిబ్బందిని అభినందించాడు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA :: AT : HYDERABAD
A.S No. 337 OF 2024

BETWEEN:
G.Machender Nath ...Petitioner/Appellant
AND
G.Shyam Rao (died)) His L.Rs
G.Lakshmi Mohan Rao & Others
...Respondents/Respondents

To
2. Smt. G.Lakshmi Mohan Rao, W/o. Late G.Mohan Rao, Occ: Housewife, R/o. 152/2/2, Chinar Residency, 102 Wheeler's Road, Fraser Town, Bangalore-560 005.
3. Ms. G.Revati Rao, D/o. Late G.Mohan Rao, Aged About 28 years, Occ: Student, R/o. 152/2/2, Chinar Residency, 102 Wheeler's Road, Fraser Town, Bangalore-560 005.
4. Ms. G.Tejeswari Rao alias G.Keerthi, D/o. Late Mohan Rao, Aged About 26 years, Occ: Student, R/o. 152/2/2, Chinar Residency, 102 Wheeler's Road, Fraser Town, Bangalore-560 005.
5. Ms. G.Bhavani Rao, D/o. Late G.Mohan Rao, Aged About 22 Years, Occ: Student, R/o. 152/2/2, Chinar Residency, 102 Wheeler's Road, Fraser Town, Bangalore-560 005.
10. Smt. P.Tara, W/o. P.Ramesh, Aged About 47 yrs., Occ: Housewife, R/o. 1/74, Bolton St. Block House Bay, Auckland, New Zealand, **Permanent Address:** H.No. 3-4-257, Flat No. 3, 2nd Floor, R.K.Bhavan, Kachiguda, Hyderabad City.
37. S.Srihari, S/o. Late S.Ganesh, aged about 55 years, Occ: Auto Driver, R/o. 11-12-112, Near Old Dena Bank, Saroornagar, Ranga Reddy District-500 035.
40. Smt. G.Kavita, W/o. G.Giridhar, aged about 47 years, Occ: Housewife, R/o. 11-207/B, Balaji Nagar Colony, Budangpet, Saroornagar Mandal, Hyderabad-500 058.
41. M/s Thirumala Constructions, having its Office at Flat No. 101, H.No. 11-149, Sahithi Complex, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad, Rep. by its Managing Partner, J.Srinivas Goud, S/o. J.Shankaraiah, R/o. H.No. 16-2-752/105-108, SBH-C Colony, Saidabad, Hyderabad.

PAPER PUBLICATION

Please take notice that the Appellant filed the above Appeal against Judgment and Decree Dated 07-03-2024, passed in O.S.No. 1141 of 2008 on the file of the Principal District Judge, Ranga Reddy District, which was filed for partition and separate possession of properties by partly decreeing the suit. Aggrieved by the same the above Appeal is filed and the same stands posted on 23-12-2024 for your appearance at 10.30 AM either in person or through your counsel otherwise you will be set exparte on the said day and the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **V.SRINIVAS,** Advocate
Arora Colony, Banjara Hills,
Hyderabad, **80196 22291.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962